www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -12 శనివారం 12 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

తెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాల కోసం

వరంగల్‌లో మెగా జాబ్ మేళా

ప్రారంభించిన మంత్రులు

త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్

వెల్లడించిన మంత్రి సీతక్క

3లో.

తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి

ఉప లోకాయుక్తగా జగ్జీవన్ కుమార్ నియామకం

హెచ్‌ఆర్సీ చైర్ పర్సన్‌గా షమీమ్ అక్తర్ నియామకం

నియామక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి

జస్టిస్ షమీమ్ అక్తర్

3లో.

ఫ్యూచర్ సిటీ మెట్రో విస్తరణకు

డిపిఆర్ సిద్ధం చేయండి

- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం
- మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి
- బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ నిర్మాణం
- మీరాలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మిగతాది 3లో...

400 ఎకరాలు దోపిడీకి స్కెచ్

- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చరో చెప్పాలి
- దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 11 ప్రజావినికిడి:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. మిగతాది 3లో...

తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు ప్రకటించిన అమిత్ షా

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి
- పళనిస్వామి సారథ్యంలో ఎన్నికలకు వెళతామన్న అమిత్ షా
- పొత్తు కోసం ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని స్పష్టీకరణ
- ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్న పవన్ కల్యాణ్

ఏప్రిల్11(జర్నలిస్ట్ వార్త): తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. మిగతాది 3లో...

అభివృద్ధి..వారసత్వం

లక్ష్యంగా పయనం

2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం

విపక్షాలది కుటుంబ రాజకీయం

వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం

వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం

ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా



3లో

బనకచర్లపై ఏపీ ముందుకు వెళ్లకుండా చూడండి

: జీఆర్ఎంబీకి తెలంగాణ లేఖ

గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాసిన తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ

పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై టెండర్లు చేపట్టకుండా చూడాలని విజ్ఞప్తి

ఈ నెల 7వ తేదీన జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించామని వెల్లడి

3లో

పూలే జయంతి సందర్భంగా

సిఎం రేవంత్ నివాళులు

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: :మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

కడప, ఏప్రిల్ 11 ప్రజావినికిడి:ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం కన్నులు పండుగ జరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒంటిమిట్ట కోదండరాముని కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వేదికపై నుంచి సీతారాముల కల్యాణం తిలకించారు. అనంతరం వేడుకను ఉద్దేశించి ప్రసంగించారు. పరిపాలన అంటే రామ పాలన జరగాలని అందరూ కోరుకుంటారన్నారు. త తిరుపతి నుంచి ఒంటిమిట్ట వచ్చే సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలి. కొండలపై ఆయుర్వేద మొక్కలు నాటాలి. టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం. టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తాం. దేవాలయాలు లేకుంటే కుటుంబ వ్యవస్థ ఉండేది కాదు. ప్రపంచంలో ఇటువంటి వ్యవస్థ లేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రామరాజ్యం తేవడమే నా ఆకాంక్ష అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీరాముని సాక్షిగా రాష్ట్రం ప్రతిఒక్కరికి న్యాయం చేస్తానని.. భారత దేశం ప్రధాని నాయకత్వంలో రామరాజ్యం గా అభివృద్ధి చెందుతుందన్నారు.

షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి

ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారాలు..

- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా అవార్డులు..
- షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ), మిద్దెల సత్యనారాయణకు అవార్డులు..
- విజయవాడలో జర్నలిస్టులకు 2024-2025 సంవత్సరానికి పురస్కారం..
- 34 విభాగాలు-97 మందికి రెండు తెలుగు రాష్ట్రాల్లో అవార్డులు..
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు..

ప్రజావినికిడి,(షాద్ నగర్): తన కలంతో సమాజాన్ని మేల్కొపుతూ,పీడిత ప్రజల గొంతుకలై నిలిచిన తెలుగు జర్నలిస్టులను గుర్తించి పురస్కారాలు అందించడం గొప్ప గౌరవం.ఇటువంటి ఆదర్శనీయ,మహత్తర ఆలోచనకు..జీతాలు లేని జర్నలిస్టుల జీవితాల ఇళ్ళకు మామిడి తోరణాలు కట్టాలన్న ఆ సంకల్పానికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాంది పలికింది.నిప్పులాంటి నిజాలను నిలువుటద్దంగా రాసి.. ప్రజలముందు ఉంచిన ముఖ్యమైన జర్నలిస్టులకు రెండు తెలుగు రాష్ట్రాలలో వారి ప్రతిభకు ఫలితం, గుర్తింపు,గౌరవాన్ని ఇవ్వాలని సంకల్పించింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, ఆంధ్రప్రదేశ్ మంత్రులు, మరికొందరు ఫిలిం ప్రొడ్యూసర్స్,నటులు, ఇతర సామాజిక కార్యకర్తల చేతులమీదుగా అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని జర్నలిస్టుల సంక్షేమ సంఘం చేపట్టింది. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రెండు రాష్ట్రాల నుండి దాదాపు 97 మంది జర్నలిస్టులను ఎంపిక చేసి 34 విభాగాల్లో వారినీ గుర్తించి అవార్డులు ప్రకటించింది.ఇందులో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రాంతం నుండి బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో సీనియర్ జర్నలిస్ట్ స్థానిక వార్త రిపోర్టర్ ఎండి ఖాజాపాషా (కేపి) అవార్డుకు ఎంపిక కాగా,మరో పాత్రికేయుడు మిద్దెల సత్యనారాయణకు సామాజిక స్పృహ చైతన్యం విభాగంలో అవార్డును ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక వార్తలు ప్రజల ముందుకు తీసుకురావడం,ఎంతో నైపుణ్యత ప్రాచుర్యాన్ని పొందడం విశేషం.తెలుగు దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాల్లో ఢిల్లీ నుండి ఇతర ప్రాంతాల్లో కూడా తెలుగు జర్నలిస్టులుగా సేవలు అందిస్తున్న అనేకమందికి కూడా అవార్డులు ప్రకటించారు.

సేవలకు గుర్తింపు..

జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని సామాజిక సేవలో భాగంగా కూడా మరెన్నో విశిష్ట సేవలు అందిస్తూ సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న అనేకమంది జర్నలిస్టులకు 34 విభాగాలు 97 మందికి రెండు రాష్ట్రాల్లో అవార్డులను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతులమీదుగా అవార్డు అందజేసేందుకు విజయవాడ వేదిక ఏప్రిల్ 12న తుమ్మలపల్లి కళాక్షేత్రం సిద్ధం అయింది. ఆంధ్రప్రదేశ్ మంత్రులు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి తరలిరానున్నారు. నిరంతర అప్రమత్తత, తత్పరతలతో, నిర్భీతితో, ఆశ్రితపక్షపాతానికి, అవినీతికి ఆస్కారం లేకుండా, పారదర్శకమైన వార్తలను సేకరించి ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా.. ఖచ్చితమైన సమాచార సారథిగా వీరు సమాజానికి అందించిన సేవలకు గాను'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం'ఆధ్వర్యంలో 'ఉత్తమ తెలుగు జర్నలిస్టులకుఉగాది పురస్కారాలు' అందజేస్తున్నాట్టు కమిటీ ప్రకటించింది. అక్షర యోధులు అందరికీ శుభాకాంక్షలనీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పురస్కారాల అవార్డు గ్రహీతల జాబితాను విడుదల చేసింది.

ఘనంగా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలు..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ లోని మహనీయుల విగ్రహాల వద్ద పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు కౌలే జగన్నాథం పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత ప్రభుత్వాలు మహత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయడంలో విఫలం చెందాయని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహాలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని పూలే యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో ప్రచురించాలన్నారు.పూలే యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు అవకాశాలు ఇవ్వాలని పార్లమెంట్ లో బీసీ బిల్లును ప్రవేశపెట్టేటట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు.

కుల మతాలకు ఐకమత్యం భారతదేశం..

వక్ఫ్ బోర్డు రద్దు కోసం మైనారిటల ర్యాలీ..

ర్యాలీలో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మైనారిటీ నాయకుడు ఇబ్రహీం..

ప్రజావినికిడి,(షాద్ నగర్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ముస్లిం పౌరులు వక్ఫ్ బోర్డు రద్దు చేయడంపై భారీ ర్యాలీ నిర్వహించారు.ముస్లిం సోదరులకు మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మద్దతు తెలిపారు.ఏదైనా నూతనంగా ప్రవేశపెట్టే బిల్లు ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా ఉండేలా చూసుకోవాలని మైనారిటీలకున్న సమస్యలు ఏంటో విని ఆ విధంగా సవరణలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గౌస్ జానీ మైనారిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

ప్రజావినికిడి,(షాద్ నగర్)
మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకుని షాద్ నగర పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలు..

ఓబీసీ మోర్చా షాద్ నగర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ మల్చలం మురళి అధ్యక్షతన..

ప్రజావినికిడి,(షాద్ నగర్):మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ముదిరాజ్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ మున్సిపల్ ఉపాధ్యక్షులు మల్చలం రాము,చెట్ల వెంకటేష్,ప్రశాంత్ ముదిరాజు గిరిజన మోర్చా నాయకులు ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ చారి,కాసోజు శివ,కిరణ్ ఇతర భారతీయ జనతా పార్టీ నాయకులు మహాత్ముడి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

నేడుహనుమాన్ జయంతి

జగిత్యాల **ఏప్రిల్ 11 ప్రజావినికిడి:** శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది.ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమత్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్ధ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్ధ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి.

పేద వర్గాలకు వనరుల్లో సమాన అవకాశాలు దక్కడమే..

జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి..

జ్యోతిరావు పూలే లాంటి వారి స్పూర్తితోనే కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ పోరాటం

టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):దేశంలోని 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో,విద్యా, ఉద్యోగ తదితర అన్ని రంగాలలో సమాన అవకాశాలు లభించినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కొత్తపేటలోని బీజేఆర్ భవన్ లో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు,బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే సాగించిన పోరాటం చాలా గొప్పది అన్నారు.జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలలో అవకాశాలు లభించాలని బ్రిటిష్ పాలన కాలంలోనే పోరాటం చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు.ఆయన చూపిన ఆదర్శ మార్గంలోనే రాహుల్ గాంధీ కూడా దేశంలో కులగణన జరగాలని,90 శాతం ఉన్న పేద వర్గాలకు సంపదలలో సమాన వాటా లభించాలన్న లక్ష్యంతో పోరాటం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ సూచన మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. పేదల ఆస్తులైన ప్రభుత్వ భూములను రాయితీల రూపంలో కార్పొరేట్ సంస్థలు పొందుతున్నందున, ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్స్ కల్పించాలని యూపీఏ హాయంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. విద్యా హక్కు చట్టం తీసుకువచ్చి పేద వర్గాలకు విద్యను అందించాలన్న సంకల్పంతో యూపీఏ ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఇందుకు జ్యోతిరావు పూలే లాంటివారే ఆదర్శమన్నారు. కానీ నేడు దేశంలో పేదలు కడుతున్న పన్నులను.. సంపన్నులకు దోచిపెడుతున్నారని, వారికి

లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లాంటి పేద వర్గాలు బాగుపడతాయని భావిస్తే..గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇంకా అన్యాయం జరిగిందని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణలో దోపిడీ పాలన సాగించిందని ఆరోపించారు. రాజశేఖర్ రెడ్డి హాయంలో తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలకు తూటు పొడిచారని విమర్శించారు.కెసిఆర్ పాలనలో పేదలు చదివే విద్యాసంస్థలను మూసేసి..బడా రాజకీయ నాయకులకు కళాశాలలు, విద్యాసంస్థలను కట్టబెట్టారని ఆరోపించారు.పేద వర్గాలకు విద్య దక్కకుండా ఖరీదుగా మార్చారని విమర్శించారు. సమాజంలో ఇంకా వివక్ష కొనసాగుతుందని రాజస్థాన్లో సీఎల్పీ నాయకుడు గుడికి వెళ్తే..అపచారం జరిగిందని చెబుతూ.. ఆ తర్వాత ఆ దేవాలయాన్ని శుద్ధిచేసిన తీరు ఇటీవల చోటు చేసుకుందని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే కాలం నాటి వివక్ష ఇంకా కొనసాగడం దారుణమని పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే లాంటి వారి ఆశయాలతోనే రాహుల్ గాంధీ పేద వర్గాలకు అన్ని రంగాలలో సమాన వాటా దక్కాలని కోరుతున్నారన్నారు. ఇందుకు 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేయాలని పోరాడుతున్నారన్నారు. జ్యోతిబాపూలే లాంటి వారి జయంతులు, వర్ధంతులు,విగ్రహాల ఏర్పాటు కాకుండా.. సమాజంలో సమాన హక్కులు,మన అవకాశాల కోసం ఆయన చేసిన పోరాటాలను ముందు తీసుకెళ్లినప్పుడే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు జైహింద్ గౌడ్,చామకూర రాజు, రఘురాం నేత,కోల జనార్ధన్,ఉపేంద్ర,కె.వి గౌడ్,శ్రీనివాస్ గౌడ్, దాము మహేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

డిపిఆర్ సిద్ధం చే యండి

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు- మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు- అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ను ఏర్పాటు- చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు- పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటు-లో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు- ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు- పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు- ఈ ఐలాండ్ జోన్ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్మెంట్ ఎ÷-లాన్ను దృష్టిలో పెట్టు-కొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టు-కునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి
అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు.
ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ- వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే
పొత్తు ప్రకటించిన అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల సమావేశం నిర్వహించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పడి లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయాన్నిఆయన గుర్తు చేశారు.ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. ఈ పొత్తు రెండు పార్టీలకు లాభదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని వెల్లడించారు. స్టాలిన్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకు సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తెస్తోందని అమిత్ షా విమర్శించారు.

ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్న పవన్ కల్యాణ్

తమిళనాడు రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, అన్నాడీఎంకే పార్టీల మధ్య పొత్తు కుదిరింది. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ-అన్నాడీఎంకే కూటమికి శుభాకాంక్షలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. తమిళనాడులో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకోవడం ఆహ్వానించదగిన పరిణామం అని అభివర్ణించారు. కూటమి తరపున సీఎం అభ్యర్థిగా పళనిస్వామి పేరు ప్రకటించారని, తద్వారా పాలనాపరమైన అనుభవం ఉన్నవారికి బాధ్యతలు అప్పగిస్తామని తమిళనాడు ప్రజలకు కూటమి తెలియజేసిందని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ సందర్భంగా పళనిస్వామికి అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎన్డీయే పాలనా విధానాల ద్వారా రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమవుతుందని, తమిళనాడు రాష్ట్రానికి ఎన్డీయే కూటమి ద్వారా కచ్చితంగా మేలు చేకూరుతుందని స్పష్టం చేశారు.

అభివృద్ధి..వారసత్వం
లక్ష్యంగా పయనం

వారణాసి, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల

వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

తెలంగాణ టెట్ షెడ్యూల్ విడుదల
జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

తెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాల కోసం
వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు

వరంగల్, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

400 ఎకరాలు
దోపిడీకి స్కెచ్

(మొదటి పేజీ తరువాయి)

హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి నియామకం

హైదరాబాద్ ఏప్రిల్ 11 ప్రజావినికిడి:: తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉప లోకాయుక్తగా

బీ.ఎస్. జగ్జీవన్ కుమార్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్‌గా షమీమ్ అక్తర్ నియమితులయ్యారు. మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి. కిశోర్‌లను ప్రభుత్వం నియమించింది. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పోస్టుల భర్తీ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 5వ తేదీన సచివాలయంలో సమావేశమైన సెలక్షన్ కమిటీ అభ్యర్థుల జాబితాను పరిశీలించి వీరి పేర్లను ఖరారు చేసింది.

వేల కోట్ల కమీషన్ పోయిందని కేటీఆర్‌కు అక్కసు: మహేశ్ కుమార్ గౌడ్

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేలాది ఎకరాలను విక్రయించిందన్న టీపీసీసీ చీఫ్

కంచ గచ్చిబౌలి భూముల గురించి పదేళ్లు ఎందుకు పోరాడలేదని ప్రశ్న

కోకాపేటలో వేలాది ఎకరాలను విక్రయించారని ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: బిల్లీరావుతో కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల కమీషన్ ఒప్పందం చేజారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆక్రోశంతో మాట్లాడుతున్నారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వేలాది ఎకరాల భూమిని విక్రయించారని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూమిని తమ అనుయాయులకు కట్టబెట్టిందని ఆయన దుయ్యబట్టారు. కంచ గచ్చిబౌలి భూముల గురించి గత పదేళ్లలో ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములు కోర్టు వివాదంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుప్రీంకోర్టులో పోరాడి 400 ఎకరాలను సాధించిందని, లేకుంటే అవి ఐఎంజీ చేతికి వెళ్లేవని అన్నారు. కోకాపేటలో వేల ఎకరాలను రూ. 100 కోట్లకు ఎకరం చొప్పున విక్రయించలేదా అని మహేశ్ కుమార్ గౌడ్ నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలాది ఎకరాలను విక్రయించినప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో కంపెనీలు వస్తే రాష్ట్రంలో లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని ఆయన అన్నారు.

బనకచర్లపై ఏపీ ముందుకు వెళ్లకుండా చూడండి

: జీఆర్ఎంబీకి తెలంగాణ లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: గోదావరి - బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా చూడాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)కు లేఖ రాసింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) కార్యాలయం జీఆర్ఎంబీకి లేఖను పంపింది.పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని ఆ లేఖలో తెలంగాణ కోరింది.ఈ నెల 7వ తేదీన జరిగిన సమావేశంలో ఇదే

అంశాన్ని ప్రస్తావించామని గుర్తు చేసింది. గోదావరి-బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ సభ్యులు చెప్పారని గుర్తు చేసింది. అయితే మరుసటి రోజే ఆంధ్రప్రదేశ్ జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొంది. కాబట్టి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను తక్షణమే నిలువరించాలని తెలంగాణ కోరింది.గోదావరి-బనకచర్ల అనుసంధానానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో 16ను జారీ చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ జీఆర్ఎంబీకి లేఖ రాసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీని కూడా లేఖకు జత చేసింది.

అణగారిన వర్గాలకు అక్షరదీపం జ్యోతిరావు పూలే

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.. -ఎన్పి ఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
అణగారిన వర్గాలకు అక్షర దీపం,సామాజిక సమానత్వం మహిళా హక్కుల పరిరక్షణకు బాటలు వేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,అసమానతల చెర నుండి ప్రజలను విముక్తి చేసేందుకు ఆయన చేసిన కృషి అపూర్వమని ఆయన చేసిన సేవలను కొనియాడారు.పూలే ఆశయాల బాటలో నడవడం మన బాధ్యత. అణగారిన వర్గాలకు, దళితులకు, మహిళలకు విద్యను అందుబాటులోకి తేవడమే నిజమైన ఘన నివాళులు అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు.భారత సమాజం అసమానతలతో నిండిన కాలంలో జన్మించిన జ్యోతిరావు గోవిందరావు పూలే

(1827%-%1890) విద్యను సాధికారతకు మార్గంగా చూశారు. సామాజిక శిక్షణ ఉద్యమకారుడు, మహిళల హక్కుల కోసం పోరాడిన ఈ మహనీయుడు భారత దేశానికి అపార సేవలు అందించారు.జ్యోతిరావు పూలే తన జీవితం మొత్తాన్ని అణగారిన తరగతులకు విద్యను అందించడానికే అంకితం చేశారు.ఆ కాలంలో మహిళలకు విద్య అనేది సాధ్యాసాధ్యాల మధ్య ఉండగా,ఆయన తన సతీమణి సావిత్రిబాయిని దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తయారు చేశారు.1848లో పుణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా మహిళా విద్యకు బీజం వేశారు.విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, సామాజిక చైతన్యానికి, చైతనిక ఆలోచనలకు మార్గం చేయాలని ఆయన విశ్వాసం. బాల్యవివాహం, కులవ్యవస్థ,మహిళల అణచివేత వంటి అన్యాయాలకు ఎదురు నిలిచి, విద్య అనే ఆయుధంతో శోషణ వ్యతిరేకంగా పోరాడారు.జ్ఞానం లేకపోతే మనిషి అడుగడుగునా తడబడతాడు అనే నమ్మకంతో ఆయన ప్రవేశపెట్టిన సత్యశోధక సమాజం అనేది సామాజిక సమానత్వానికి నాంది పలికింది.అందరికీ విద్య అందే హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఒక వెలుగుల దీపంగా మారింది.ఆయన చూపించిన దారిలో నడవడం అనేది సామాజిక వికాసానికి వేసే బలమైన మెట్టు అని ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జై స్వరాజ్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు మర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా హస్తినపురం డివిజన్ పరిధిలోని జెడ్.పీ.రోడ్డు వై జంక్షన్ వద్ద భారస పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల శివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు.వారు భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం,పేద,అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,శ్రీనివాస్ యాదవ్,బాలంఈశ్వర్,అనిత, శ్రీనివాస్ నాయక్,సల్వాచారి,ఇబ్రహీం,సయ్యద్,కృష్ణ,వేణు తదితరులు పాల్గొన్నారు.



పేదల కోసం పనిచేస్తున్న మోదీ ప్రభుత్వం

కేశబోయిన శ్రీధర్

ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):
పేదల కోసం మోదీ ప్రభుత్వం పని చేస్తుందనిహైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు.ఈ సందర్భంగాహిమాయత్ నగర్ డివిజన్‌లోని బగ్గీ ఖానా (పాత ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలో) "గావ్ చలో%-%బస్తీ చలో" అభియాన్ కార్యక్రమం జరిగింది,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులను కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని,కేంద్ర పథకాలు నేరుగా పేద జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర వహిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంటోనీ పిళ్ళై,సాయి తదితరులు పాల్గొన్నారు.

మొగిలిగిద్దలో చీపురు చేతబట్టి స్వచ్ఛతకు బీజేపీ రాష్ట్ర నేత బాబయ్య శ్రీకారం

"గావ్ చలో -బస్తీ చలో"లో భాగంగా మొగిలిగిద్ద గ్రామంలో బీజేపీ నేత అందే బాబయ్య,

ప్రజావినికిడి, (షాద్ నగర్):భారతీయ జనతా పార్టీ చేపట్టిన "గావ్ చలో%-%బస్తీ చలో" మహాకార్యక్రమంలో భాగంగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య శుక్రవారం రోజు మొగిలిగిద్ద గ్రామంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్వచ్ఛ భారత్ మిషన్ పై ప్రజల్లో చైతన్యం కలిగించారు.గ్రామ వీధుల్లో స్వయంగా చీపురు పట్టుకొని శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న బాబయ్య, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ ఉద్యమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.తరువాత గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార,విద్యా,ఆరోగ్య సేవల అమలును సమీక్షించారు. అంగన్‌వాడీలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధుల

వినియోగం గురించి కూడా సమగ్ర అవగాహన కలిగించారు.అంతేగాక,గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులను సందర్శించి నీటి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని,గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత, శుభ్రత,ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని బాబయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బీజేపీ జిల్లా

అధికార ప్రతినిధి కక్కునూరు వెంకటేష్ గుప్తా,బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్,ప్రశాంత్ ముదిరాజ్,జిల్లా గిరిజన మోర్చా నాయకులు వినోద్,కార్యకర్తలు సార అంజయ్య గౌడ్ పిల్లి బాబు మల్లెల ఆనంద్ అంబటి శివకుమార్ మహేష్ మింట్రీ రవి పందుగ శ్రీకాంత్ వినోద్ జవాజి శివప్ రామకృష్ణ పి పవన్ కళ్యాణ్ ప్రశాంత్,సుమన్ పోగుల వెంకటేష్, సదానంద్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ లో రక్తదాన శిబిరం

ప్రజావినికిడి, (నాంపల్లి):
మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా మారం జగదీశ్వర్, డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం,హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేడు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ ప్రాంతంలోని రక్త నిల్వల అవసరాలను తీర్చడం ద్వారా సామాజిక న్యాయం, సేవ యొక్క డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని గౌరవించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం.ఈ శిబిరం హైదరాబాద్ జిల్లా, నాంపల్లిలోని గృహకల్ప కాంప్లెక్స్, టీఎన్జీఓస్ యూనియన్‌లో జరిగింది.వివిధ ప్రభుత్వ శాఖల నుండి వచ్చిన ఉద్యోగులు రక్త దానం చేశారు. సామూహిక బాధ్యత, సమాజ సంక్షేమం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ టీఎన్జీఓస్ యూనియన్ ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించింది."డాక్టర్ అంబేద్కర్ జీవితం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, న్యాయమైన సమాజ స్థాపనకు అంకితం చేయబడిందని గద్దం ప్రసాద్ కుమార్ శాసనసభ స్పీకర్ అన్నారు.మన సమాజం యొక్క ఆరోగ్య శ్రేయస్సుకు దోహదం చేయడం ద్వారా ఆదర్శాలను ప్రతిబింబించడానికి రక్తదాన శిబిరం మా వినయపూర్వకమైన ప్రయత్నం అని ఎండి.ఫహీముద్దీన్ ఖురేషి,ఉపాధ్యక్షుడు %ఁ% అధ్యక్షుడు, టిఆర్ఎంఆఇఎస్, ఎమ్మెల్సీ కోదండరామ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎంఎన్‌జె,ఓజిహెచ్, కింగ్ కోఠి,ఐపిఎం %ఁ% తలసేమియా సికిల్ సెల్ సొసైటీ రక్త నిల్వ కేంద్రాలతో కలిసి నిర్వహించారు.రక్త దాన శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య సిబ్బంది,వాలంటీర్లకు టీఎన్జీఓస్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది.

భూభారతిని ప్రజలకు అంకితం చేస్తాం..

ఈ నెల 14న శిల్పారామం వేదికగా సీఎం చేతుల మీదుగా ఆ కార్యక్రమం నిర్వహణ..

ధరణి పేరుతో గత ప్రభుత్వం ఒక కోటి 57 లక్షల ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టింది..

విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

ప్రజావినికిడి,(రంగారెడ్డి):
మణుగూరు రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజున సాయంత్రం ఐదు గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజు మణుగూరులోని పినపాక శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక

అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా మనస్ఫూర్తిగా ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వంపై ఎంతమంది,ఎన్ని శక్తులు,కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఈ ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ధరణి ప్రవేశ పెట్టీ ఒక కోటి 57 లక్షల ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు.ధరణి మూడేళ్ల పాటు అమల్లో ఉన్న రూల్స్ ను రూపొందించలేదని.. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన భూభారతి చట్టానికి చట్టం రూపొందించిన అనతి కాలంలోనే రూల్స్ ను రూపొందించమని తెలిపారు.దీని ద్వారా చిన్న సమస్య కూడా క్షణాల్లో ప్రకారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ పాదయాత్ర యాదగిరిగుట్టకు చేరుకున్న శుభ సందర్భాన వారికి ఘన సన్మానం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ మురళి మల్లెలం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు షాద్ నగర్ నుంచి గత మూడు రోజుల క్రితం హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో బయలుదేరిన పాదయాత్ర బృందం యాదగిరిగుట్టకు చేరుకున్న శుభ సందర్భాన వారిని కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షాద్నగర్ ముఖ్య నాయకులు బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ అలాగే షాద్ నగర్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మల్లెలం రాములు అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస చారి ప్రధాన షాద్ నగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి జంబుల నరసింహ అదేవిధంగా గజ్జల ప్రవీణ్ కిసాన్ మోర్చా నాయకులు రామకృష్ణగారు షాద్ నగర్ సీనియర్ నాయకులు శేరి విష్ణువర్ధన్ రెడ్డి ఈ యాత్రకు ఘనమైన స్వాగతం పలికి వారితోపాటు లక్ష్మీనరసింహస్వామి కమాన్ నుంచి యాదగిరిగుట్ట వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

గుంతలు తీసిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయాలి..

కార్పొరేటర్ పవన్...

ప్రజావినికిడి,(కొత్తపేట):శుక్రవారం రోజు రాజీవ్ గాంధీ నగర్ లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీలో జలమండలి అధికారులు డ్రైనేజీ కోసం గుంతలు తీసి సరిగ్గా ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో కాలనీ ప్రజలు నడవలేకపోతున్నారని వాహనదారులకు కూడా ఇబ్బందులు పడుతున్నారని మ్యాన్ హోల్స్ కూడా పాడైపోయాయని తెలియజేయడంతో, వారు సమస్యను పరిశీలించి వెంటనే జలమండలి ఏఈ శ్రవంతి తో మాట్లాడటం జరిగింది. గుంతలు తీసిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయించాలని తెలియజేశారు, పాడైపోయినటువంటి డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ అన్ని మరమ్మత్తులు చేయించాలని కాలనీలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కాలనీ అధ్యక్షుడు స్వామి,భిక్షపతి, ధనరాజ్,నాయకులు ఠాకూర్ అశ్విన్,కొత్త తిరుమల,వెంకట్ రెడ్డి, గట్టు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ పవన్..

ప్రజావినికిడి,(కొత్తపేట):మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శుక్రవారం రోజు కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ ఫేస్ 2 లో పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు.1873 సెప్టెంబరు 24న,పూలే తన అనుచరులతో కలిసి,దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని తెలియజేశారు. అలాంటి గొప్ప వ్యక్తిని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబాపూలే

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్..

షాద్ నగర్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా షాద్ నగర్ బీఆర్ఎస్ నేత,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాత్మా పూలే అని చెప్పారు.సబ్బండ కులాల అభ్యున్నతి కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూలే ఆశయాలను అమలు చేసిందన్నారు.అదే స్పూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే సామాజిక ప్రగతి సాధ్యమని వెల్లడించారు.

సాగునీరు,ఉచిత విద్యుత్,రైతుబంధు, పంట కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని చెప్పారు.పేదల్లో కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక భరోసా పెంచిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కార్యాచరణతో దేశ ప్రగతిలో రాష్ట్ర ఆర్థిక ప్రగతి కీలక భూమిక పోషించిందని వెల్లడించారు.పూలే స్ఫూర్తితో తొలి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన కార్యాచరణను నేటి ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాజ్యలక్ష్మి, నాయకులు దేవేందర్ యాదవ్,రఘునాథ్ యాదవ్,చింటూ, కానుగు అనంతయ్య, పిల్లి శేఖర్,చీపిరి రవి యాదవ్,ఒగ్గు కిషోర్, గౌస్ జానీ,నందిగామ శ్రీనివాస్,బూర్గుల ఎల్లయ్య,ప్రేమ్ కుమార్ గౌడ్,చిన్న యాదగిరి,దొడ్డి రవి, అల్లాడ శేఖర్,శ్రీకాంత్ గౌడ్,రాఘవేందర్, శీలం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

ప్రజావినికిడి,(బాలాపూర్): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి,ఆయన సేవలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని,విద్యకు పెద్దపీట వేసి నూతన మార్గాలను చూపించారని కొనియాడారు.వారి ఆలోచనలకే కొనసాగింపుగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో 1000 గురుకులాల్ని ప్రారంభించారని, అందులో 600 గురుకులాలు ప్రత్యేకంగా బాలికల కోసం ఏర్పాటు చేశారని వెల్లడించారు. దండేసి దండం పెట్టడం కాదు ఆశయాన్ని సాధించినప్పుడే ఆయనకు అదే ఘన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,దిండు భూపేష్ గౌడ్,సిద్దాల బీరప్ప,అర్కల భూపాల్ రెడ్డి,శీను నాయక్,దీప్లాల్ చౌహాన్,అనిల్ యాదవ్,రమేష్, విజయ్,దయానంద్, మహిళా అధ్యక్షురాలు సునీత,సుర్విలత తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభ కోసం హైకోర్టుకు బీఆర్ఎస్...

విచారణ ఈ నెల 17కు వాయిదా

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సభకు పోలీసులు అనుమతి నిరాకరణ

సభకు అనుమతి ఇచ్చేలా ఆదేశించాలంటూ బీఆర్ఎస్ నేతల పిటిషన్

17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలన్న హైకోర్టు

హైదరాబాద్, ప్రజావినికిడి:
వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల

17వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు తమ పిటిషన్‌లో కోరారు.
ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ పోలీస్ కమిషనర్, కాజీపేట ఏసీపీలను బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరఫున ఈ నెల 21వ తేదీ వరకు సమయం కోరారు. అయితే, సభకు ఏర్పాట్లు చేసుకోవలసి ఉన్నందున ఈ నెల 17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పంట

నష్టం వివరాలు సేకరిస్తున్నాం

అత్యధికంగా సిద్దిపేట

జిల్లాలోనే పంట నష్టం నష్టపోయిన పంట వివరాలు

త్వరితగతిన నమోదు చేయాలి

వ్యవసాయ శాఖ

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఏప్రిల్ 11హైదరాబాద్, ప్రజావినికిడి:
రాష్ట్ర వ్యాప్తంగా గత 3, 4 రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 24 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఇందులో ఎక్కువగా సిద్దిపేట జిల్లాలోనే పంటలకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ

శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబుతో కలిసి ఆయన సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం, ఇబ్రహీంనగర్‌లో శుక్రవారం పర్యటించి ఇటీవల కురిసిన వడగండ్ల వానలకు నష్టపోయిన పంటలను పరిశీలించి మాట్లాడారు. రైతులు అధైర్యపడవద్దని, రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పంట నష్టం వివరాలకు సేకరిస్తున్నామన్నారు. గత 3, 4 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వడగండ్ల వానతో రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన పంటల వివరాలను త్వరతగతిన సేకరించి ప్రభుత్వానికి పంపాలన్నారు. తమ ప్రభుత్వం రైతు సర్కార్ అని అన్నారు. మంత్రుల వెంట జిల్లా కలెక్టర్ మను చౌదరి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రాధిక, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతితులు, నాయకులు, రైతులు ఉన్నారు.

యూనివర్స్ బేక్స్ అండ్ కేక్స్ షాపు ప్రారంభోత్సవం..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): శుక్రవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలో నూతన యూనివర్స్ బేక్స్ మరియు కేక్స్ (యూనివర్స్ బేక్స్ అండ్ కేక్స్) షాపు ప్రారంభోత్సవం కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బేకరీ యజమాని సాయినాథ్ రెడ్డి,గన్నా రెడ్డి నాయకులు నరసింహారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘానికి కంప్యూటర్ ను అందజేసిన ఎంజాల విజయ్ కుమార్

ప్రజావినికిడి,(అంబర్ పేట్): పద్మశాలి ప్రముఖులు, ప్రముఖ కాంట్రాక్టర్ ఎంజాల విజయ్ కుమార్ అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘానికి కంప్యూటర్ ను శుక్రవారం విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా విరాళం ఇచ్చిన దాత ఎంజాల విజయ్ కుమార్ ను సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్,అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్ కుమార్,కోశాధికారి భీమనపల్లి అశోక్, ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య,గంగిశెట్టి సత్తయ్య,కుందేనా సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజి వెంకటరమణ, తీగల నరేందర్, సంయుక్త కార్యదర్శి గందేమల్లి శ్రీనివాస్, గంగిశెట్టి మల్లేశం, ప్రచార కార్యదర్శి వనం రమణ,నిజాం కాలేజ్ ప్రిన్సిపల్ ఏవి రాజశేఖర్,సభ్యులు నాగుల రాజేందర్, డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ తదితరులు శాలువాతో సన్మానించారు.

యువకుడిని గొంతునులిమి హతమార్చిన ట్రాన్స్‌జెండర్లు

మహబూబ్‌నగర్ ఏప్రిల్ 11 ప్రజావినికిడి:
మహబూబ్‌నగర్ జిల్లా, మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రామక్రిష్ణ (25) అనే యువకుడు తనతో కలిసి తిరగడం లేదని, ఈ మధ్యకాలంలో ఫోన్ మాట్లాడడం లేదనే నెపంతో గద్వాలకు చెందిన ట్రాన్స్‌జెండర్ శివాణితో పాటు మరో ముగ్గురు ట్రాన్స్ జెండర్లు గొంతునులిమి హతమార్చారు. మృతుడి బంధువుల కథనం ప్రకారం..రామక్రిష్ణ ఇంట్లో ప్రవేశించి వారు తలుపులు వేసి నోట్లో బట్ట పెట్టి గొంతునులిమి, విచక్షణా రహితంగా దాడి చేశారు. దీంతో ఆ యువకుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో గమనించిన ట్రాన్స్‌జెండర్లు నలుగురు కలిసి ఓ వాహనంలోజిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యులకు చూపించగా మృతి చెందాడని చెప్పడంతో అక్కడి నుండి వారు పారిపోయారు. తన సోదరి వివాహానికి కుటుంబ సభ్యులందరూ వెళ్లడంతో వారితో పాటు రామక్రిష్ణ కూడా వివాహానికి బయల్దేరే సమయంలో ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం ట్రాన్స్‌జెండర్ శివాణి అమ్మ పోలీసుల ఆధీనంలో ఉన్నట్లు సమాచారం. కాగా, మృతుడికి నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం కాగా ప్రస్తుతం ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నట్టు సమాచారం. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఆస్పత్రి ముందు బంధువులు ఆందోళనకు దిగారు.

నేడు ఎపి ఇంటర్ ఫలితాలు

అధికారిక వెబ్‌సైట్..వాట్సాప్‌లో వెల్లడి

సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లోకేశ్

అమరావతి, ఏప్రిల్ 11 ప్రజావినికిడి: ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామన్నారు. విద్యార్థుల తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు చెప్పారు. కాగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి1న ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు.మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాంది. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తి చేశారు. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరీకరణ చేసేందుకు 5-6 రోజుల సమయం పట్టింది. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులకు రోజు మార్చి రోజు పరీక్షలు జరిగాయి. ఈ క్రమంలో అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,535 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు- చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలను 'నో మొబైల్ జోన్'గా ప్రకటించారు. ఈ సంవత్సరం -టె-న్త్, ఇంటర్ హాల్‌టికెట్లు- విడుదల చేసినట్టుగానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేశారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను చూసుకోవచ్చు. ఇకపోతే తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5న మొదలై 25వ తేదీతో ముగిసాయి. ప్రస్తుతం మూల్యాంకన ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు విడుదల చేయనున్నట్లు- తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారిక వర్గాల సమాచారం.

మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యనాయుడు

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రజావినికిడి:: తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం - 2020 సైతం దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

తగ్గేదేలే అంటున్న వర్మ...

మరో సినిమా ప్రకటన

టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తాజా చిత్రం 'శారీ' బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ సినిమాలో హీరోయిన్ అందాలను ఆరబోసినప్పటికీ ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ వర్మ ఏమాత్రం తగ్గడం లేదు. మరో సినిమాను ప్రకటించారు. 'పోలీస్ స్టేషన్ మే బూత్' అనే హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ఈ సినిమా ట్యాగ్ లైన్.ఈ సినిమాలో మనోజ్ బాజ్ పేయి ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా గురించి వర్మ మాట్లాడుతూ... మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెళతామని... పోలీసులు భయపడినప్పుడు ఎక్కడకు పరుగెత్తుతారు? అనే పాయింట్ మీద కథ తిరుగుతుందని చెప్పారు. ఒక భారీ ఎన్ కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్ గా మారుతుందని... గ్యాంగ్ స్టర్ దెయ్యాల నుంచి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరుగెత్తుతూ ఉంటారని తెలిపారు. ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు ఆయన మాటలను బట్టి తెలుస్తోంది.

ఎటూ తేల్చుకోలేకపోతున్న ఐశ్వర్య

సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ ఆర్టిస్టులకు నిద్ర పట్టనీయవు. ఒకవేళ సక్సెస్ వస్తే ఆ సక్సెస్ ను ఎలా నిలుపుకోవాలా అని ఆలోచిస్తూ తర్వాతి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అదే ఫ్లాప్ అయితే తర్వాతి సినిమా అయినా ఇంకా బెటర్ గా ఉండాలని ఆ కోణంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అందుకే ఆర్టిస్టుని హిట్టూ, ఫ్లాపూ ఊపరాడనీయకుండా చేస్తాయంటారు. ఇప్పుడు తెలుగమ్మాయి ఐశ్వర్యా రాజేష్ కూడా అలాంటి పరిస్థితే ఎదుర్కొంటుంది. ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు తమిళంలోనే బాగా పాపులరైంది. తమిళంలో ఐశ్వర్య రాజేష్ ఎన్నో సినిమాలు చేసింది. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో ఐశ్వర్యా రాజేష్ ఈ ఏడాది మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో భాగ్యం పాత్రలో ఐశ్వర్యా రాజేష్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. వెంకటేష్ తో పోటీ పడి మరీ ఐశ్వర్య ఆ సినిమాలో నటించింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో పాటూ అమ్మడి పాత్రకు కూడా మంచి ప్రశంసలు రావడంతో ఐశ్వర్యకు వరుస ఆఫర్లు వస్తాయని, ఆమె కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పటివరకు ఐశ్వర్య తన నెక్ట్స్ తెలుగు సినిమాను ఇంకా అనౌన్స్ చేయలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అందుకున్న సక్సెస్ ను కంటిన్యూ చేయాలని ఐశ్వర్యా రాజేష్ ఎంతో జాగ్రత్తగా ఉంటూ తర్వాతి సినిమాల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఎటూ తేల్చుకోలేకపోతుంది. కాస్త లేటైనా సరే మంచి కథ వచ్చే వరకు సినిమాను ఒప్పుకోకూడదని డిసైడింది ఐశ్వర్యా. ఆల్రెడీ రెండు స్క్రిప్ట్స్ ను పూర్తి చేసిన ఐశ్వర్య ఈ ఏడాది తర్వాత వాటిని అనౌన్స్ చేసే ఛాన్సుంది. తమిళంలో కరుప్పర్ నగరం, మోహన్ దాస్ మరియు తీయావర్ కులైగల్ నడుంగ సినిమాలకు కమిట్ అయిన ఐశ్వర్యా ఆల్రెడీ షూటింగ్ లో ఉన్న కన్నడ సినిమా ఉత్తరాకాండలో కూడా నటిస్తోంది. త్వరలోనే ఐశ్వర్య తన తెలుగు సినిమాను ప్రకటించే అవకాశముంది.

నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష

సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు.

మాస్ జాతరతో వస్తోన్న రవితేజ

వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. -టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడీ కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు- చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ-శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అభిమానులకు ఈ 'మాస్ జాతర' పండుగలా మారనుంది.

నటుడు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా

ఏరువాక ఆగే పాట విడుదల

జగమెరిగిన సత్యం ఏప్రిల్ 18న థియేటర్స్ లో సందడి..!

ప్రజావినికిడి,(సినిమా): అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు.అవినాష్ వర్మ ఆద్య రెడ్డి,నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్,పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది.ఈ మూవీ నుండి ఏరువాక ఆగే అనే సాంగ్ ను ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు.

విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెలంగాణ నేపద్యంలో 1994 లో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు తిరుపతి పాలే.ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అచ్చ విజయ భాస్కర్ సినిమాను గ్రాండ్ గా నిర్మించారు.సురేష్ బొబ్బిలి అందించిన ఈ చిత్ర పాటలకు మంచి స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, జగమెరిగిన సత్యం టైటిల్ బాగుంది.నేను విడుదల చేసిన ఏరువాక ఆగే సాంగ్ ఎమోషనల్ గా ఉంది. మంచి కథ కథనాలతో వస్తోన్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ అందరికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు.ఏప్రిల్ 18న ఈ సినిమాను అందరూ థియేటర్స్ లో చూసి కొత్త నటీనటులను ఎంకరేజ్ కోరుకుంటున్నట్లు తెలిపారు.

నటీనటులు:అవినాష్ వర్మ, ఆద్య రెడ్డి, నీలిమ పతకమ శెట్టి తదితరులు
డైరెక్టర్:తిరుపతి పాలె
నిర్మాత:అచ్చ విజయ భాస్కర్
కెమెరామెన్:షోయబ్
ఎడిటర్:అమర్ రెడ్డి
మ్యూజిక్: సురేష్ బొబ్బిలి
ప్రొడక్షన్ డిజైనర్: శ్రీపాల్ మాచర్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిరణ్ కుమార్ ఘటకల

పూరి,ఛార్మిల సినిమా లో టబూ?

వరుస డిజాస్టర్లతో ఇబ్బంది పడుతున్న పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని ఛార్మి కౌర్ నిర్మాతగా నిర్మించబోతున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు తెరమీదకి వస్తూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఈ సినిమాలో టబూ లేదా రవినా టాండన్, ఇద్దరిలో ఒకరు కీలక పాత్రలో నటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఎట్టకేలకు టబూ ఫిక్స్ అయింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, పూరి జగన్నాథ్, ఛార్మితో కలిసి టబూతో ఉన్న ఒక ఫోటోని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. పూరి జగన్నాథ్ చెప్పిన లైన్ విని సేతుపతి బాగా ఎక్సైటెట్ అయ్యాడని, ఎప్పుడెప్పుడు సినిమా మొదలు పెడదామా అని ఎదురు చూస్తున్నాడని అంటు-న్నారు. ఇక ఈ సినిమాలో టబూ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లు-గా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాతో పూరి జగన్నాథ్ మంచి కంబ్యాక్ ఇస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.

విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల

చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613